# ప్రాణశిల్పం

– కొత్తపల్లి ఉదయబాబు

''అబ్బ! కితకితలు పెడుతోంది నాన్నా!''

''కొంచెంసేపు ఓపిక పట్టయ్యా! ఈయేల అక్టోబర్ రెండు. ఈ యేల ఈ ఏసం కడితే బోలెడంత పేరొత్తాది'' అని కొడుకును సముదాయిస్తోంది సుబ్బులక్ష్మి. గురువులు తన కొడుకు పదేళ్ళ వెంకటేశుకి విగ్రహాలకు వేసే పెయింట్ వేస్తున్నాడు.

''నీకు సదువంటే యిట్టమనే గందా మరి బడిలో సేర్పించినా! ఏదో ఆ టీచరమ్మ దయవల్ల నీకు నాలుగు అచ్చరం ముక్కలు వత్తన్నాయి. మూడు కేజీలు బియ్యం ఇత్తన్నారు. వారానికి రెండుమార్లు నీకోసమేగందా! నీకో అచ్చరం ముక్క అబ్బి బగమంతుడి దయవల్ల నువ్వు కనీసం పంతులయ్య ఉద్యోగం సంపాదించినా మన జీవితం హాయిగా గడిచిపోద్దిరా అబ్బీ. ఈ యేల టౌను ఆల్లో నిన్ను ఈ ఏసంతో సూసి నోళ్ళు కళ్లకి నిజంగా గాంధీబాబుని సూసినంత సంబరం రావాల! సరేనా?''

తండ్రి మాటలు వాడిలో ఉత్తేజాన్ని నింపాయి.

''సరే అయ్యా! వేషం బాగా వేస్తాను. నీకు పేరొచ్చేలా వేస్తాను. నువ్వే చూద్దువుగాని'' అన్నాడు వెంకటేశు మెరిసే కళ్లతో.

మేకప్‌మెన్ మిగతా మెరుగులు దిద్దాడు.

అచ్చమైన బాలగాంధీలా వున్నాడు వెంకటేశు.

ఆ రోజు గాంధీ జయంతి.

ఆ ఎలిమెంటరీ మున్సిపల్ పాఠశాల స్వర్ణోత్సవాల సందర్భంగా హెడ్‌మిస్ట్రస్ రాజేశ్వరిదేవి విద్యార్థుల తల్లిదండ్రులనుండి కార్గిల్ ఫండు నిమిత్తం కలెక్ట్ చేసిన ఫండును చెక్ రూపంలో ఎంఆర్‌వోగారికి అందించడానికి సర్వసన్నాహాలు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో బృందంచేత 'డెత్ బిఫోర్ ప్రేయర్స్' అన్న అంశాన్ని నాటకంగా వేయిస్తోంది. తపస్సులా భావించి ట్రెనింగ్ ఇచ్చిన ఆమె విధానమే గురువులకి ఎంతోగానో నచ్చేసింది.

గురువులు, తాత ఒడినే బడిగా చేసుకుని విజ్ఞానం సంపాదించాడు. అతని తాత గాంధీగారి ఉద్యమ స్ఫూర్తి, దేశభక్తి, దేశ ప్రజలను సంఘటితం చేయడంలో చూపిన నేర్పుల గురించి కథలు కథలుగా చెబుతున్నప్పుడల్లా ఎదురుగా తెల్లవాళ్ళు ఉంటే నిలువునా నరికేద్దామన్నంతగా ఆవేశంతో కంపించిపోయేవాడు. ఆ కథలే అతనిని చిన్ననాటి నుంచీ గాంధేయవాదిగా చేశాయి.

నేలమీద చీమని కూడా చూసి అడుగువేసే అతని ప్రతి కదలికలోనూ గాంధేయత్వం స్పష్టంగా కనిపిస్తూ వుంటుంది. చిన్ననాటినుంచీ కష్టపడి పని చేసి వచ్చిన డబ్బులతో కోళ్ళను పెంచి అమ్మడమేగానీ గుడ్డుకూడా తినని శాకాహారి గురువులు. అవ్యాజమైన అతని దేశభక్తి ముందు ఈనాటి ఏ రాజకీయ నాయకుడైనా తల వంచుకుని తీరవలసిందే.

సభా ప్రారంభం అయింది. కార్గిల్ ఫండ్ కలెక్షన్ కోసం వెంకటేశు బృందం ఎంత కష్టపడిందీ హెడ్‌మిస్ట్రెస్ రాజేశ్వరిదేవి వివరించి చెబుతుంటే అభం శుభం తెలియని ఆ పిల్లలు పడ్డ కష్టానికి సభికుల కళ్ళు చెమర్చాయి. ప్రతిరోజూ ఉదయం కోవెలకి, సాయంవేళల బస్‌కాంప్లెక్స్, రైల్వేస్టేషన్‌లో తిరిగి సేకరించిన మొత్తం సుమారు మూడువేల నాలుగు వందల రూపాయల చిల్లరచూసి సభికులు ముక్కున వేలేసుకున్నారు. అందరూ ఆ లేత మనసుల్ని, వాళ్ళను ప్రభావితం చేసిన రాజేశ్వరిదేవిని వేనోళ్ళ కొనియాడారు.

తరువాత నాటకం ప్రదర్శింపబడింది. ఒక్కక్షణం రెప్పవేస్తే అద్భుత దృశ్యం మిస్సయిపోతామేమో అన్నంత అద్భుతంగా వెంకటేశు గాంధీ పాత్రలో లీనమై నటిస్తుంటే చూసినవారికి కంటిచూపుతప్ప నోటి మాటే లేకుండా పోయింది. అతడు 'హేరామ్' అంటూ నేలకొరిగిన దృశ్యం అందరి హృదయాలనీ కలచివేసింది.

వెంకటేశుకి ఎమ్మార్వో ప్రత్యేక ప్రశం[illegible] ఐదువందల రూపాయల స్వంత నగదు [illegible] తిని కూడా ఎనౌన్స్ చేసారు. ఆయన[illegible] మిగతా అధికారులంతా కూడా సహాయం చే[illegible] వేయి రూపాయల పైబడిన మొత్తం వెంక[illegible] లభించింది.

ఆనందోత్సాహాల మధ్య ఫంక్షన్ దిగ్విజయ[illegible] ముగిసింది.

• • •

ఎంతో ఉత్సాహంతో ఇల్లు చేరిన వెంకటేశు తల్లిదండ్రుల ఆనందానికి అవధులులేవు. గురువులు 'వెంకటేశుని' ఎత్తి గిరగిరా తిప్పేశాడు.

''కళ్లు తిరుగుతున్నాయయ్యా!'' అంటున్నా వినిపించుకోలేదు.

''ఆడిని అంత ఎత్తు ఎగరేసి తిప్పేత్తన్నావేంటి? ఏం వచ్చినా అట్టుకోలేం నిన్ను మావా. ఇంకసాల్లే దింపు. సంబడం సంబడమాని'' అంటూ బలవంతంగా గురువులు చెయ్యిపట్టి ఆపింది సుబ్బులక్ష్మి.

''నీకు మాత్తరం సంబడం కాదా ఏటి?'' ఆమె నల్లని నడుము ముడతల్లోవ్లో చక్కిలిగిలి పెడుతూ అన్నాడు గురువులు.

''పిల్లలుండగా సరసమేంటి మావా? అద్సరేగానీ ఆడికి ఈ ఏల అయినా కాసింత మంచి వణ్ణం తెచ్చిపెట్టు. 'మంచి వణ్ణం' అంటే పలావు అని ఆమె అర్థం.

''ఓ అట్టాగే'' హుషారుగా బయల్దేరబోతూ వెంకటేశు దగ్గరకు వచ్చి ''అడ్డమైన ఎదవ నాయాళ్ళ ఇళ్ళకి ఎల్లకురా అయ్యా! ఇప్పుడే వచ్చేత్తను'' అంటూ వెంకటేశుని ముద్దు పెట్టుకుని హోటల్‌కి వెళ్ళిపోయాడు. కార్తీక వన భోజనంలా సంబరంగా సంతోషంగా వారి రాత్రి భోజనాలు పూర్తయ్యాయి.

ఆ రాత్రంతా గురువులు, సుబ్బులక్ష్మి ఒకటే ప్రణాళికలు వెంకటేశు భవిష్యత్తు గురించి.

తన బిడ్డ కష్టార్జితం వెయ్యికిపైగా! ఒక్కసారి అంత మొత్తం తమ జీవితంలో చూడలేదు తామిద్దరూ.

రిక్షా అద్దెకు తీసుకుని ఏరోజు కిరాయి ఆ రోజు చెల్లించగా మిగిలిన డబ్బు రోజుకి వంద లోపే. అందులో కొంత మొత్తం పోస్టాఫీసులో వేయిస్తోంది రాజేశ్వరిదేవి. ఆమె మాట వేదంతో సమానం ఆ దంపతులకి. తెనాలి రామలింగడిని అనుగ్రహించిన దుర్గామాతలా అగుపిస్తుంది ఆమె వాళ్ళ కళ్ళకి.

వాళ్ళిద్దరూ ఆమెను కలసినప్పుడల్లా అంటుంది ఆమె ''చూడు గురువులూ! వెంకటేశుకి అసాధారణమైన తెలివితేటలున్నాయి. ఏది చెప్పినా వెంటనే అర్థం చేసుకోగల విజ్ఞత భగవంతుడు అందరికీ ఇవ్వడు. అలాంటి అదృష్టం వున్న నీ బిడ్డని భగవంతుడి ప్రసాదంగా భావించి నువ్వు ఎటువంటి చెడు అలవాట్లకి లోనుకాక వాడిని కష్టపడి చదివించు. నా

చేతనైనంత సాయం నేనూ చేస్తాను. మట్టిలో మాణిక్యంలాంటి వాడు ప్రకాశించాలంటే వాడిని అన్నివిధాలా మెరుగుపెట్టాలి. అందుకు అవసరమైనది డబ్బు. వాడిని ఉన్నతస్థితిలో చూడగలనన్న నమ్మకం నాకు వుంది. అందుకోసం కష్టించు. శ్రమించు. ఆ తరువాత వాడిని చూసి నువ్వు గర్వపడినంతగా మరెవ్వరూ గర్వించరు. ఆ ఆనందం నీకు దక్కాలనుకుంటే ఆలోచించి అడుగువేయి.''

ఆ మాటలు అనుక్షణం వారిద్దరినీ స్పందింపజేస్తూనే వున్నాయి. అందుకే అంతగా ఆలోచిస్తున్నారు. ఆ డబ్బుతో ఏం చేయాలా అని! పోస్టాఫీసులో అయిదేళ్ళకి రెట్టింపు అయ్యేలా వేస్తే ఎలా వుంటుంది? లేదా ఈ డబ్బుకి కొంత అప్పుచేసి సొంత రిక్షా కొనుక్కుంటే ఎలా వుంటుంది? పోనీ నాలుగు చక్రాల బండిమీద ఏదైనా యాపారం ప్రారంభించేదా?

మొత్తానికి ఒక నిర్ణయానికి రాలేని ఆ దంపతులు దీనికి పరిష్కారకర్త కూడా రాజేశ్వరిదేవిగారే అని నిర్ణయానికి వచ్చి అమాయకత్వం ముఖంలో నింపుకుని నిద్రపోతున్న బిడ్డని ముద్దులు పెట్టుకుని నిద్రకు ఉపక్రమించారు. వారి అంతరంగాల నిండా ఇంద్రధనుస్సు రంగుల్లో కలలే!

• • •

మరుసటిరోజు ఉదయం-

గొల్లుమంటున్న తల్లి ఏడుపువిని ఉలిక్కిపడి లేచిన వెంకటేశు కొయ్యబారిపోయాడు.

ఎదురుగా తండ్రి శవం.

కొడుకుని చూస్తూనే ''ఒరే అయ్యా! మీ నాన్న మన్ని అన్యాయం సేసి ఎల్లిపోయాడ్రా! రాత్రంతా ఎన్నెన్ని కలలు కన్నాడో! ఎంత సంబరపడిపోయాడో! ఆ మాయదారి గుండెనొప్పి ఇప్పుడే రావాలా? ఇంక మనకు దిక్కు ఎవడ్రా దేవుడో!'' అంటూ కొడుకుని గుండెల్లో దాచుకుని గుండెలు పగిలేలా రోదించసాగింది.

తనని ఎంతో అపురూపంగా పెంచిన తండ్రి తన ముందు కదలిక లేకుండా శూన్యంలోకి చూస్తున్నట్లుగా జీవంలేని కళ్లతో పడుకుని ఉండడం చూస్తూనే ఆ లేత హృదయం కణకణమండుతున్న ఇటుకల కొలిమిలా తయారైంది.

భగవంతుడు అసలు పేదవాళ్ళను ఎందుకు పుట్టిస్తాడు?

ఆ ప్రశ్న వాడు తనలో తాను చాలాసార్లు వేసుకున్నాడు.

తండ్రి రూపాయినిచ్చి కొనుక్కోమన్నప్పుడల్లా కళ్ల ముందు ఐస్‌క్రీమ్, రకరకాల చాక్లెట్లు, అందమైన బెలూన్లు అన్నీ...అన్నీ ఈ లోకంమీద కసి తీరా కొనేసుకుందామని ఎంతో ఆవేశపడినా విచక్షణ దాన్ని పొదుపు చేయమనేది. వాడి లేత హృదయం అందమైన ఫ్లవర్ వాజ్ పగిలినట్లు భళ్ళున బద్దలై తండ్రి శవంమీద పడి వెక్కివెక్కి ఏడవసాగాడు.

విషయం తెలుసుకున్న రాజేశ్వరిదేవి అన్నివిధాల సుబ్బులక్ష్మికి, వెంకటేశుకి ఓదార్పు అయ్యారు. కావాల్సిన అన్ని ఏర్పాట్లు చూశారు.

అయినా ఆ పాల మనసులో ఎన్నో ప్రశ్నలు. రేపటి నుంచి అమ్మని చదువు మానేసి తను పోషించాలా? లేదా అమ్మే తనని చదివిస్తుందా? అందుకు ఏం చేయాలి? ఆ పసి(డి) మనసు పరిష్కారం కోసం మార్గం వెతుకుతోంది.

• • •

నాలుగురోజుల అనంతరం-

ఆ రోజు ఉదయం సుబ్బులక్ష్మి రాజేశ్వరిగారి దగ్గరకివచ్చింది.

''అమ్మా! రాత్రిపూట ఒక్కత్తినీ ఉండాలంటే బయమేత్తోందమ్మా! ఈ పదిరోజులు వెంకటేశుని మీకాడ ఉంచుకోకుండా అంపేయండి. సుట్టుపక్కల వాళ్లున్నా ఎవరి పని ఆల్లది. అంచేత పరీచ్చలొచ్చినప్పుడు మీ ఇంటికాడ సదివిద్దురుగానీ.. నేను ఎంత చెప్పినా వినకుండా 'మేడమ్‌గారు కోప్పడతారు' అంటూ ఆ రోజే వచ్చేసాడు.''

భర్తపోయి వారంరోజులు కూడా కాకుండానే



## అమ్మకం

"మావారు రోజూ లేటుగా వచ్చి కథలు వినిపిస్తుంటారు" అంది రాధ.

"అలాగా మరి నువ్వేం అనవా?" అడిగింది గీత.

"భలేదానివే? ఎందుకంటాను? నేనా కథల్ని మా పక్కింటి రచయిత్రికి అమ్ముకుని సొమ్ము చేసుకుంటుంటేను?"

## క్రూరంగా

"ఆవిడ చూపు అంత క్రూరంగా వుంటుందెందుకు?"

"ఆవిడ చేసే ఉద్యోగమేమిటో తెలిస్తే నువ్వా ప్రశ్న వేసేవాడివి కాదు."

"అలాగా? ఏం చేస్తుంటుందావిడ? ఆడ పోలీసా?"

"ఆడపోలీసైతే మరీ అంత క్రూరంగా ఎందుకు చేస్తుంది? ఆవిడ ప్రభుత్వాసుపత్రిలో ఆయా?"

## పిచ్చి?

"డాక్టర్ రావు దగ్గరికి పొరపాట్న కూడా వెళ్లకు. ఆయనకు పిచ్చి..."

"అదేంటి అలా అంటున్నావ్? ఆయనకు పిచ్చని ఇంతవరకూ ఎవ్వరూ అనలేదే?"

"భలేవాడివే? ఆయనకు పిచ్చి లేకపోవడం ఏంటి? నిన్న నేను కడుపునొప్పితో ఆయన క్లినికెళ్తే "రండ్రండి...బాగున్నారా? ఆరోగ్యం బాగుందా? అని పలుకరించాడు."

## నిర్ధారణ

"మీవారికి పిచ్చి అని మీరెలా నిర్ధారణకు రాగలిగారు?" అనసూయని అడిగాడు సైకియాట్రిస్ట్ సుబ్బిరెడ్డి.

"లేకపోతే ఏంటి డాక్టర్? ఫస్ట్ తారీకునాడు ప్రేమించినట్టు మిగతా రోజుల్లో కూడా ప్రేమించమని అడుగుతున్నారు" చెప్పింది అనసూయ.

-సుజీవన (వారాసిగూడ)

స్కూలుకు వచ్చిన సుబ్బులక్ష్మినిచూసి విస్తుపోయారు రాజేశ్వరిదేవి.

"అదేమిటి లక్ష్మీ! ఆ రోజు మీ ఇంటి దగ్గర వాడిని చూడడమే. ఈ పదిరోజులూ నీకు తోడుగా ఉండి అప్పుడు స్కూలుకు రమ్మన్నానే! అప్పటినుంచీ వాడు మళ్లీ స్కూలుకే రాలేదు" అన్నారు అయోమయంగా.

"అయ్యో! నా దేవుడోయ్! నా బిడ్డను కూడా నాకు దూరం చేశావా? నేనేం సేతున్రా దేవుడో!" అంటూ కూలబడి భోరున ఏడవసాగింది.

రాజేశ్వరిగారి కళ్లల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి.

"ఊరుకో లక్ష్మీ! వాడు అమాయకుడు కాదు. చాలా తెలివైనవాడు. ఏదో సాధించుకొద్దామని వెళ్లుంటాడు. నువ్వేం కంగారుపడకు. నేను ఎంక్వయిరీ చేయిస్తాను" అంటూ ధైర్యం నూరిపోసారు.

మరో మూడురోజుల గడిచాయి.

శివరాత్రికి ఉపవాసం వుండి కూడా సెలవురోజు కావడంతో వెంకటేశుకోసం చుట్టుప్రక్కల ఊళ్ళన్నీ వెదికించారు. ఫలితం శూన్యం.

ఆ నాలుగోరోజున సుబ్బులక్ష్మి వాడిని పెడరెక్కలు విరిచి బలవంతంగా స్కూలుకు తీసుకురావడం చూస్తూనే ఆశ్చర్యపోయారు రాజేశ్వరిగారు.

"ఎక్కడ దొరికాడు లక్ష్మీ? ఎక్కడ దొరికాడు వీడు?" ఆనందం, ఉద్వేగం సమ్మిళితమైన కంఠంతో అడుగుతూ దగ్గరగా వచ్చిన ఆమె కళ్లకు వాడు మసకమసకగా కనిపించసాగాడు.

"ఆడినే అడగండమ్మా. బిక్కమొగం ఏసుకుని వాడే పొద్దుటే ఏడుస్తూ వచ్చాడు. నేను ఇంక బడికే ఎల్లనని, సదువుకోనని ఒకటే గొడవ. ఆ మాటేదో మీ ముందే సెప్పమని లాక్కువచ్చాను."

ఆ మాటలతో రాజేశ్వరిగారిలో ఆవేదన బదులు ఆవేశం పెల్లుబికింది.

"ఏరా చెప్పు! చదువు మానేస్తానన్నావా? చెప్పు" ఆమె కళ్లల్లో నిప్పులు కురిసే బదులు అగ్నిపర్వతాలు బ్రద్దలయ్యే నీడలు కనిపిస్తున్నాయి.

వాడు మాట్లాడలేదు.

"నేను ఓ వందసార్లయినా అడిగానమ్మగారూ. ఆ మాట తప్ప మరో మాటేలేదు. వాడి అయ్యలా ఓపిగ్గా అడిగే శక్తి నాకు లేదమ్మా. విసిగిపోయి మీ కాడకి లాక్కొచ్చాను. పైగా నన్ను పోసిత్తాడుట కూలి పని చేసి."

"పోనీ ఎక్కడికెళ్లాడో అదైనా చెప్పాడా?" ఆమె కంఠం పదునైన కత్తి అంచులా ఉంది.

"లేదమ్మగారూ. నేను చెప్పించలేక పోయాను. ...

సుబ్బులక్ష్మి తప్పుచేసినట్లు తల దించుకుం...

"అంటే తల్లిగా నీ మాట కూడా లక్ష్య... మాట!"

అంటే అమ్మ గురించి నేను చెప్పిన ... మరచిపోయాడన్నమాట. ఊహూ...కాదు... ...ర్‌గా, స్త్రీగా నేను ఫెయిల్ అయ్యాయన్న... ఎప్పుడూ ఆమె కళ్లల్లో అంత కోపపు జీరలు ... వాడు కీ ఇచ్చిన బొమ్మలా చూస్తూ చేయి చాపా...

ఆమె టేబుల్‌మీద పేము బెత్తం చేతిలోకి తీసుకు...న్నారు. సుబ్బులక్ష్మి వాడిని గబుక్కున దగ్గరకు... లాక్కుంది.

"వాడిని ఏమీ అనకండమ్మా. ఇప్పటికే ఆడు క... పించలేదనే కోపంతో వాడి ఒళ్లంతా కుళ్ళబొడిచే...సాను. మీరూ కొడితే నేను భరించలేను. వాడి కర్మ ఎట్టా వుంటే అట్టాగవుద్ది."

"నాకు అడ్డురాకు లక్ష్మీ" ఆమె హుంకరింపుకి సుబ్బులక్ష్మి వాడిని వదిలేసి అటు తిరిగి కొంగులో మొహం దాచుకుంది.

చెయ్యి చాపి వెంకటేశు ఒక్క అడుగు ముందుకేసాడు. తన చేతిమీద పడబోయే దెబ్బ తీవ్రతను ఊహించుకుంటూ సన్నగా వణకసాగాడు. టపటపా అరడజను దెబ్బలు పడిపోయాయి.

కళ్ళు తెరిచిన వెంకటేశు, వెనక్కు తిరిగిన సుబ్బులక్ష్మి కొయ్యబారిపోయారు. పిల్లలందరూ బిక్కచచ్చిపోయారు.

ఆ దెబ్బలు పడింది వెంకటేశు చేతులమీద కాదు.


ఆమె తన అరచేతులలోనే బలంకొద్దీ కొట్టుకున్న దెబ్బలు. క్షణాలమీద వాతలు తేలిపోయాయి. సుబ్బులక్ష్మి గబగబా ఆమె దగ్గరకువచ్చి ఆమె చేతిలోని బెత్తంలాక్కుని దూరంగావిసిరేసింది. అక్కడే కుండలో వున్న నీరు తీసుకుని ఆమె చేతిమీద ఎర్రగా రక్తం చిమ్మబోతున్న వాతలమీద నెమ్మదిగా పోయసాగింది.

రాజేశ్వరిగారి కాళ్లకి తీగలా చుట్టుకుపోయాడు వెంకటేశు.

"మేడం! నన్ను...నన్ను క్షమించండి మేడం. నేను చదువు మానేస్తానన్న మాట నిజమే. అయితే అమ్మని పోషిద్దామని మాత్రం కాదు" విపరీతమైన వెక్కులు వచ్చేసరికి ఆయాసంతో రొప్పుతూ ఆగాడు వాడు.

"మరి!" అనేక భావాలు కన్నీళ్ల రూపంలో చిమ్ముతుండగా వాడిని లేవనెత్తి అడిగారు రాజేశ్వరిగారు.

"మా అయ్యకి గాంధీగారి వేషం అంటే ఎంతో ఇష్టం. అయ్య నా చదువు గురించి ఎన్నో కలలు కన్నాడు. అందుకని చదువుకి ఎక్కువ డబ్బులు సంపాదించడంకోసం మొన్న శివరాత్రి కదా పట్టిసీమ తిరునాళ్ళకి వెళ్లి గాంధీగారి వేషం వేసాను. వచ్చిన చిల్లర డబ్బులు రంగు వేసుకోవడానికి సరిపోయింది. పైగా అందరూ ఒకటే ఏడిపించడమూ, వెక్కిరించడమూ. నేనెప్పుడూ ఈ గాంధీగారి వేషం ఇంక



వేయను మేడమ్!''

''ఏమైంది వెంకటేశు?'' ఆమె ఆశ్చర్యపోతూ అడిగారు. తన చేతి బాధ మంటగా మారి గుండెలదాకా ఎగబాకినట్లయింది ఆమెకి.

''ఈ పిల్లగాంధీగారి ముందు సిగరెట్ కాలిస్తే ఏం చేస్తాడో చూద్దాంరా? మందు తాగితే ఏమంటారో చూద్దాంరా? అంటూ తాగి నా చుట్టూ తిరుగుతూ సిగరెట్ పొగ నా మొహంమీద వదిలారు. నాముందే పేకాట ఆడారు. నా చేతికర్ర లాగి నా పిలక పీకి ఏడిపించారు మేడమ్. గాంధీ తాత అంటే వాళ్ళకి భయంలేదా మేడం?'' వాడు ఇంకా వెక్కుతూనే చెప్పిన మాటలు విని ఆమె హృదయం జాలితో నిండిపోంది.

''చూడు వెంకూ! తెలివితేటలు ఉండి కూడా కాలం వృధా చేసుకుంటూ తాము ఏ స్థితిలో వున్నామో తెలియని మూర్ఖులు మన మధ్య ఎంతో మంది వున్నారు. ఈ వేళ వాళ్ళంత స్వేచ్ఛగా ప్రవర్తించగలగడానికి కారణం ఆనాడు మన గాంధీ తాత దేశం మొత్తాన్ని ఏకత్రాటిమీద నడిపించి అహింసాయుధంతో దేశానికి తీసుకువచ్చిన స్వాతంత్ర్యమే. కానీ చూడు లోకంలో అందరూ అలాంటివాళ్ళే వుండరు.

నీవు నీ బృందంతో ఎంతో కష్టపడి పనిచేసావు. నిస్వార్థంగా నువ్వు కృషి చేయబట్టే అంత కార్గిల్ ఫండును మనం అధికారులకు అందించగలిగాం. దాన్ని మనమే కాజేద్దా అనే ఆలోచన మనకు ఉంటే తాత్కాలికంగా బాగుపడతామేమోగానీ మనం చేసిన తప్పును మన మనసు ఎత్తి చూపిస్తూనే వుంటుంది. అందరూ దానం చేయకపోయినా నువ్వు అడిగిన వెంటనే దానం చేసిన మహనీయుల మంచితనం వల్ల నేరా ఇంకా సమాజం మనుగడ సాగుతోంది. అంటే కొంద్దరైనా మంచి వారు ఉన్నారనే కదా అర్థం. నువ్వు అలాంటి వాడివని తెలియక ఏడిపించిన ఆ మూర్ఖుల్ని పట్టించుకోకు.

హంసలా ఆరునెలలు బ్రతికితే చాలు కాకిలా కలకాలం బ్రతికేకన్నా! నీకో సంగతి తెలుసా? శ్రీనివాస రామానుజం అని ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త. మన భారతీయుడు. వంద పేజీల సింగిల్ రూల్స్ నోట్స్‌మీద ఆయన కాలక్షేపం కోసం చేసిన లెక్కలలో ఒకదానిని కంప్యూటర్లు వున్న ఈ రోజుల్లో కూడా ఇద్దరు అమెరికన్ విద్యార్థులు సాధించడానికి పది సంవత్సరాలు పట్టిందని పేపరు వార్తలలో నువ్వు ఒక సారి ప్రేయర్‌లో చదివావు గుర్తుందా? అయితే ఆయన అతి చిన్న వయసులోనే అంటే సుమారు 33 సంవత్సరాల వయసులోనే మరణించారు. ఆయనే బ్రతికుంటే ప్రపంచం అప్పుడే ఇరవై రెండో శతాబ్దంలోకి దూసుకువెళ్ళేది. నువ్వు ఆదర్శంగా తీసుకోవలసింది అటువంటి వాళ్ళనిగానీ చెడును కాదు. గాంధీ తాత వేషం నువ్వు అంత సమర్థవంతంగా వేయబట్టే అందరూ నిన్ను మెచ్చుకున్నారు. అంటే నువ్వు గాంధీగారిలా కొంచెంసేపయినా అందరినీ నమ్మించగలిగావు అన్నమాటే కదా. ఆ నమ్మకం పునాదిగా వేసుకో. చదువుపట్ల విశ్వాసం పెంచుకో. గత చరిత్ర మనం తెలుసుకునేది. దాన్ని పునాదిగా చేసుకుని వినూత్నమైన విజ్ఞానం సంపాదించి సమాజాన్ని ముందుకు తీసుకుపోవడానికి కాని ఎవరో మూర్ఖులు ఏడిపించారని నీలా అందరూ చదువు మానేస్తే చివరికి నువ్వు తాత అయ్యేనాటికి ఈ సమాజంలో మనుషులు ఉండరు. పిశాచాలుంటాయి.

అందుకని నువ్వు కష్టపడి చదువుకో. నీ చదువుకు అంతరాయం కలుగకుండా చూసే పూచీ నాది. మీ అమ్మ అంటావా? మా ఇంట్లో పని చేస్తుంది. మాతోనే తింటుంది. తన జీతం డబ్బులు నీకు ఫీజు కడతాను. ఒకవేళ నేను కట్టలేకపోయాననుకో. ఆ డబ్బు దానం చేసే దాతనైనా చూస్తాను. నాకా నమ్మకం వుంది.

ఇంకోసారి 'నేను చదువుకోను' అన్న మాటలు నీ నోటినుంచి నేను వినకూడదు. ఆ మాటలు నా ముందు అనదలచుకుంటే మాత్రం ఇంకెప్పుడూ నీ మొహం నాకు చూపించకు'' వేదమంత్రాల్లా స్ఫుటంగా ఆమె నోటినుంచి వచ్చిన వాఖ్యలను వాడి పాల మనసులో ఉత్సాహ కెరటాలు ఎగిసెగిసి పడసాగాయి.


''నిజం మేడం! మీ పాదాల మీద ఒట్టు. నేను ఇంకెప్పుడూ మీ మనసు బాధ కలిగేలా తప్పుడు మాటలు మాట్లాడను. తప్పుగా ప్రవర్తించను. మా అమ్మమీద ఒట్టు. మీరు చెప్పినట్లు నడుచుకుంటాను.''

ఆమె కాళ్లపై సాష్టాంగపడిపోయిన కొడుకును చూసి కళ్ళు తుడుచుకుని పైకి లేవనెత్తింది సుబ్బులక్ష్మి.

రాజేశ్వరిగారు వాడి కళ్ళు తుడిచి ఆప్యాయంగా తల నిమిరారు. మనసులో మంట పూర్తిగా చల్లారిపోవడం వల్ల కాబోలు ఆమె చల్లని మృదువైన స్పర్శతో వాడు జీవం పోసిన వినాయకుడి బొమ్మలా కళకళలాడుతున్నాడు. వాడు ఆ ఇద్దరి తల్లుల అనిర్వచనీయమైన సంతృప్తికి వెలకట్టకలిగిన కుబేరుడు కావాలి అన్నట్లుగా శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ పటం మీద నుంచి గాలికి ఎగిరిన ముద్దమందారం సరిగ్గా వాడిని ఆశీర్వదిస్తూ వాడి మీద పడి ప్రకాశిస్తోంది. పాలరాయి శిల్పంలా చెక్కిన రూపశిల్పంలా రాజేశ్వరిదేవిగారిని అపురూపంగా, ఆరాధన భావంతో చూస్తూ ఉండి పోయింది సుబ్బులక్ష్మి.

★

## రికార్డు దీపం



ఆ మధ్య ముంబాయిలోని 9మంది యువకులు కలిసి అతి పెద్ద లాంతరు తయారుచేసారు. దాని ఎత్తు 38 అడుగులు. 22 అడుగుల వెడల్పు. 15 రోజుల్లో ఆ యువకులంతా కలిసి రూపొందించారు. రెండువేల థర్మకోల్ షీట్లు, 28 కేజీల మేకులు, పది బల్బులు ఏర్పాటు చేసారు. ఆ లాంతరు పుణెలోని గణేష్ కళాకేంద్రంలో ప్రదర్శించారు. యువకుల శ్రమ ఫలించి గిన్నీస్ బుక్ వారు వారిని అభినందిస్తూ ఓ లేఖ వ్రాసారు. ఆ మహాదీపాన్ని ఓ వరల్డ్ రికార్డుగా గుర్తించామనీ, అది రికార్డు బుక్‌లో నమోదు అవుతుందనీ ఆ లేఖలో వుంది.

## 'హాచ్' అనే జలుబు!

'జలుబు', 'రొంప', 'పడిశం' ఆ అవస్థ పేరు ఏదైనా కానివ్వండి... అనుభవించే వారికి ఎంతో అవస్థ. అంతకుమించి చిరాకు. వైద్యరంగంలో ఎందరెందరో ఘనాపాటీలున్నా ఇంతవరకూ జలుబు నివారణకు మందులు కనిపెట్టలేకపోయారు. అయితే ఈమధ్య కాలిఫోర్నియాలోని ఓ కంపెనీ జలుబు వదిలించే మందు కనుకొంది. ముక్కులోకి ఈ మందు స్ప్రే చేస్తే చాలు, పడిశం బెడద వదిలి పోతుంది. ఆ మందులో జింక్ వుంది. ఇప్పటికిప్పుడే 104 మంది జలుబు బాధితులపై సదరు మందు ప్రయోగించిన శాస్త్రజ్ఞులకు మంచి ఫలితాలు కనిపించాయి. కొత్త మందుతో జలుబు ఒక్కరోజులో తగ్గిపోతుంది. ఇక 'హాచ్'లు, ముక్కు కారడాలు, దిబ్బళ్లు ఉండవన్న మాట. హమ్మయ్యా!

- కొడిమెల

